క్లుప్తంగా

మెరుగైన వైద్యం అందించాలి



లాగరాయి పీహెచ్‌సీలో వార్డును పరిశీలిస్తున్న ఎంపీడీవో యాదగిరీశ్వరరావు

రాజవొమ్మంగి: మండలంలోని లాగరాయి పీహెచ్‌సీను ఎంపీడీవో యాదగిరీశ్వరరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అదే సమయంలో మలేరియాకు చికిత్స పొందుతున్న ఓ రోగి వివరాలు సేకరించి ఆ వ్యక్తి ఇంటి పరిసరాల్లో ఫాగింగ్, రెండవ విడత స్ప్రేయింగ్‌కు ఆదేశాలు ఇచ్చారు. పీహెచ్‌సీలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



ఉర్రాడలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం

హుకుంపేట: మండలంలోని తాడిపుట్టు పంచాయతీ ఉర్రాడలో జిల్లా పరిషత్ నిధులు రూ.3లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఎంపీటీసీ సభ్యుడు కిలగడ సింహాచలం, సోమేలి సత్యవతి, యువజన విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, నాయకులు లక్ష్మయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోగా రాంబాబు బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన రాంబాబు

కొయ్యూరు: మండల నూతన విద్యా శాఖాధికారిగా లగిజ రాంబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కొయ్యూరు ప్రభుత్వోన్నత పాఠశాల హెచ్‌ఎంగా పని చేస్తున్న ఆయనకు ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్‌లో ఎంఈవోగా పదోన్నతి వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించే విధంగా చూస్తామన్నారు. ఆయనకు ఉపాధ్యాయులు అచ్చిబాబు, ప్రకాశ్, ఫణీంద్రుడు, రామకృష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు దుస్తులు పంపిణీ



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

హుకుంపేట: మండలంలోని తీగలవలస పంచాయతీ గుర్రలతోటలోని జయశాలి బైబిల్ రీసెర్చ్ సెంటర్‌లో జయశాలి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఎడిషనల్ డైరెక్టర్ జీవన్‌బాబు పాల్గొని దుస్తులు అందజేశారు. ఏజెన్సీలో నిరుపేదలను తమ వంతు ఆదుకునేందుకు సంస్థ తరఫున సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నటు ఆయన తెలిపారు. కాలేజ్ ఆఫ్ బైబిల్ టెక్నాలజీ పాడేరు ప్రిన్సిపాల్ అశ్విన్ పాల్గొన్నారు.

ఎంపీ దృష్టికి గిరిజన సమస్యలు



అరకు ఎంపీ గొడ్డేటి మాధవికి వినతిపత్రం అందిస్తున్న సర్పంచ్ పూర్ణిమ

హుకుంపేట: అరకు ఎంపీ గొడ్డేటి మాధవిని సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ గురువారం విశాఖలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంచాయతీల్లో నెలకొన్న పలు సమస్యలను ఎంపీకి వివరించారు. అనంతరం పలు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఎంపీ మాధవి మాట్లాడుతు గ్రామాల్లో సీసీ రోడ్లు తదితర పనుల కోసం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం



పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి



రాళ్లగరువులోని గ్రామస్తులతో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

చింతపల్లిరూరల్: రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలుచేస్తూ సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని బలపం పంచాయతీ పరిధిలోని కుదుములు, బూరుగుబయలు, తూరుమామిడి గ్రామాల్లో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయా గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 153 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలను, సంక్షేమ పథకాల అమలును అడిగి తెలుసుకున్నారు. సకాలంలో, సక్రమంగా పథకాలు అందుతున్నాయని, వైఎస్సార్‌సీపీ పాలనలో తమ జీవితాలు బాగుపడ్డాయని గ్రామస్తులు ఎమ్మెల్యే వద్ద ఆనందం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకే ఓటు వేసి గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలుచేశారని అభినందించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పాలన అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హత ఉండి ఎవరికైనా పథకాలు అందకపోతే తమ దష్టికి తీసుకు రావాలని కోరారు. అనంతరం గ్రామంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ కోరాబు అనూషా దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీడీవో ఆశాజ్యోతి, జీ.కె.వీధి ఎంపీపీ బోయిన కుమారి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, మండల కన్వీనర్ గణబాబు, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్ వలీ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా గిరిజన గ్రామాల అభివృద్ధి

అనంతగిరి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గిరిజన గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలో వాలసీ పంచాయతీలో రెండో రోజు గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. వాలసీ, నిమ్మలపాడు, రాళ్లగరువు, కరకవలస, చప్పనిగెడ్డ, మల్లుంగుమ్మి, తుబుర్తి, బిచోల్‌రంగిని గ్రామాల్లో 306 గడపలను ఎమ్మెల్యే పాల్గుణ సందర్శించారు. జోరు వానలో ఇంటింటికీ వెళ్లి యోగ క్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ గడప గడప కార్యక్రమం ద్వారా ప్రజలను నేరుగా కలిసేలా అవకాశం కల్పించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనులు అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, గడప గడప కార్యక్రమంలో సచివాలయాలకు కేటాయించిన, నిధులతో గ్రామాల అభివృద్ధి పనులు చేస్తున్నామని, అందరూ గ్రామస్తులు సహకరించాలని కోరారు. నిమ్మలపాడులోని తాగునీటి సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, సర్పంచ్ సన్యాసిరావు, వైస్ ఎంపీపీ–2 దూరు జయవర్ధిని, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్రా సూర్యానారాయణ, మాజీ సర్పంచ్ స్వామి, నాయకులు మధుసూదన్, గంగులు, సన్యాసిరావు, గురుమూర్తి, వలంటీర్లు నగేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మొక్కల పంపిణీ



హుకుంపేటలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రాజుబాబు, జెడ్పీటీసీ మత్స్యలింగం



మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖరరావు, డీపీఆర్వో గోవిందరాజులు



జీకే వీధిలో మొక్కలు పంపిణీ చేస్తున్న సీఐ అశోక్‌కుమార్

హుకుంపేట: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగంఎన్‌ఆర్‌ఈజీఎస్ ఆధ్వర్యంలో గిరిజనులకు అందిస్తున్న సపోట, కొబ్బరి, సీతాఫలం తదితర మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గిరిజన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మొక్కలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో వెంకటరావు, ఈసీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని పెదలువ్వాసింగి పంచాయతీ కేంద్రంలో ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న మొక్కలను ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు, జగనన్న సురక్ష ప్రత్యేకాధికారి డీపీఆర్‌వో గోవిందరాజులు గురువారం పరిశీలించారు. మొక్కలు తీసుకొచ్చిన వాహనం పెదలువ్వాసింగి ఘాట్‌రోడ్డు ఎక్కలేనందున పాలకొండ వద్ద మొక్కలు అన్‌లోడ్ చేసి లబ్ధిదారులకుకు పంపిణీ చేయాలని ఆదేశించారు. పెదలువ్వాసింగి సచివాలయ పరిధిలో 9ఎకరాల్లో కమల, 8ఎకరాల్లో నిమ్మ, 1ఎకరాలో సపోటా, 6ఎకరాల్లో చింత మొక్కలను ఎంపిక చేసిన 50 మంది రైతులకు 2వేల ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు పంపిణీ చేశారు. ఐదు ఎకరాల్లో టేకు, 8ఎకరాలు సిల్వర్‌వోక్ మొక్కల పంపకానికి 30మంది రైతులను ఎంపిక చేసినట్టు ఆయన అన్నారు. టీపీ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని వంచుల పంచాయతీ చామగడ్డ గ్రామంలో ఆపరేషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా, అదనపు ఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ ఆదేశాల మేరకు రైతులకు నిమ్మ, నారింజ మొక్కలను జీకే వీధి సీఐ అశోక్‌కుమార్ గురువారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రైతులకు మొక్కలు నాటి ఆదాయం పొందవచ్చన్నారు. ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నమన్నారు. ఎస్ఐ అప్పలసూరి. ఏపీఎస్పీఆర్ ఎస్ఐ ప్రసాద్ తదితరులున్నారు.

వైద్యుల బాధ్యతల స్వీకరణ



డాక్టర్ చందనశ్రీ



డాక్టర్ శాంతి ప్రియ



డాక్టర్ పృథ్వీశా

చింతపల్లిరూరల్: స్థానిక ఏరియా ఆస్పత్రిలో ఈఎన్‌టీ, పేథాలాజీస్ట్ డాక్టర్లుగా లాలం చందనశ్రీ, గోపాసిన శాంతి ప్రియ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈఎన్‌టీ డాక్టర్‌గా పనిచేసిన వరప్రసన్న నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి బదిలీ అయ్యారు.

గూడెంకొత్తవీధి: పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన రెండవ వైద్యాధికారిగా డాక్టర్ కిముడు పృథ్వీశాను ప్రభుత్వం నియమించింది. ఇక్కడ పనిచేసిన వైద్యాధికారిని సురేఖ కోత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా వైద్యాధికారిగా పృథ్వీశా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

ఘనంగా అమ్మవార్ల పండగ

రాంబిల్లి: మండలంలో వై.లోవ గ్రామంలో మరిడిమాంబ, రాజారాయుడుపాలెం గ్రామంలో నూకాంబిక అమ్మవారి పండగను గురువారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవార్లను దర్శించుకొని పసుపు, కుంకుమలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకొని పూజలు చేశారు. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

జగనన్న సురక్షతో పేదలకు మేలు



కోరాపల్లిలో ధ్రువపత్రాలను అందజేస్తున్న డీపీఆర్వో గోవిందరాజులు, ఎంపీడీవో చంద్రశేఖరరావు



దుంబ్రిగుడలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ ఈశ్వరి



కొండ్రాజుపేటలో ధ్రువీకరణ పత్రాలు పొందిన లబ్ధిదారులు



ఎ.యర్రగొండలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

దుంబ్రిగుడ: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ తదితరులు పలువురు లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు ఎంతో మేలు చేస్తోందన్నారు. ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందజేస్తోందన్నారు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, లలిత, తహసీల్దార్ నాగమ్మ, ఎంపీడీవో ఉషారాణి, సర్పంచ్‌లు రామ్మూర్తి, శారద, నాయకులు సింహాచలం, శాంతి, మల్లేశ్వరరావు, కన్వీనర్ నర్సింగరావు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని కోరాపల్లి, పెదలువ్వాసింగిలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, డీపీఆర్‌వో పి.గోవిందరాజులు, ఎంపీడీవో సీహెచ్.చంద్రశేఖరరావు, తహసీల్దార్ అప్పలస్వామి తదితరులు 1458 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సురభంగి రామకృష్ణ, గొరవ అధ్యక్షుడు కిముడు రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుర్మతి మత్స్యకొండంనాయుడు, ఎంపీటీసీలు అంగనయిని నానాజీ, గబ్బాడి సన్యాసిదొర, సర్పంచ్‌లు మసాడి రాజులమ్మ, కొండపల్లి సుబ్బలక్ష్మి, సీదరి కొండబాబు, సీడీపీవో సువర్ణమ్మ, ఇన్‌ఛార్జీ డీటీ మోహన్‌రావు, మండల జగనన్న సురక్ష ఇన్‌చార్జి కళ్యాణం, ఏఎంసీ డైరెక్టర్ ఈశ్వరపడాల్, మాజీ సర్పంచ్ పండుదొర, ఉప సర్పంచ్ జి గణపతి, నాయకులు సత్యానారాయణ, పెదబాలన్న, సూర్యప్రకాష్ నాయుడు,బంగార్రాజు, కర్రిపడాల్ పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో గల కర్రిముఖిపుట్టు,కుమడ పంచాయితీ కేంద్రాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం అధికారులు నిర్వహించారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, ఎంపీడీవో రమేష్, తహసీల్దార్ నర్సమ్మ, సర్పంచ్‌లు భాగ్యవతి, పుల్‌మొత్తి, ముత్తమ్మ, ఎంపీటీసీలు విజయలక్ష్మి, రాములమ్మల చేతుల మీదగా 200పైగా ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. నాయకులు జగబందు, సురేష్, కొండలరావు, జయదేవ్, సన్యాసిరావు,తదితరలు పాల్గొనానరు.

కూనవరం: మండలంలోని కొండ్రాజుపేటలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 83 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీపీ పాయం రంగమ్మ, సర్పంచ్ కట్టం లక్ష్మి, జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, కార్యదర్శి జి.జహ్నవి, వీఆర్‌ఓ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని పి.యర్రగొండలో గురువారం జరిగిన కార్యక్రమంలో 240 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, వైస్ ఎంపీపీ వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ళ సుబ్బలక్ష్మి, సర్పంచ్ పల్లాల రాజేశ్వరి, ఎంపీడీవో బి.శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ కె.సుధాకరరావు, నాయకులు కరణం కనకరాజు, పల్లాల తమ్మిరెడ్డి, ఈఓపిఆర్‌డీ మధుసూధనరాజు, పంచాయతీ కార్యదర్శి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష సమస్యల పరిష్కార వేదిక అవుతుందని తహసీల్దార్ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని విస్సాపురంలో జరిగిన కార్యక్రమంలో 303 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశారు. తహసీల్దార్ వేణుగోపాల్, సర్పంచ్ లు పాడియం జ్యోతి, అలివేలు,కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఆర్ఐ భూపతిరాజు, నాయకులు కురినాల వెంకట్, గొల్లపల్లి శివబాబు, ఇర్ప మంగేశ్వరరావు, నాగేశ్వరరావు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సేవామూర్తులు

రంపచోడవరం/హుకుంపేట/చింతూరు: వలంటీర్ వ్యవస్థ సేవకు మారుపేరుగా నిలిచింది. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు నియమించిన వలంటీర్లు నిజాయితీగా సేవలందించి ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. కరోనా విపత్తు వేళ వారు అందించిన సేవలకు ఎన్నో ప్రశంసలు దక్కాయి.

తలుపు తట్టి పథకాలు అందిస్తూ..

ప్రతీ నెలా ఒకటో తేదీ రాగానే తెల్లవారుజామునే తలుపు తట్టి పింఛన్ అందిస్తూ.. సంక్షేమ పథకాల చేరవేతలో ప్రతీ ఒక్కరికీ అండగా ఉంటున్న వలంటీర్ల సేవలందిస్తున్నారు. ప్రతీ కుటుంబానికి ఏయే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయో తెలియజేస్తూ వారితో దరఖాస్తు చేయించి, నేరుగా పథకాల లబ్ధిని అందేలా సహకరిస్తున్నారు. కుల, ఆదాయ, ఫ్యామిలీ మెంబర్, మ్యారేజ్ తదితర సర్టిఫికెట్లను అందించడంతో దరఖాస్తుదారులు వారి సేవలను కొనియాడుతున్నారు. రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియజేయడం వంటి సేవలను ప్రజల చెంతకే అందిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అన్ని సేవలను పైసా ఖర్చు లేకుండా ఇంటి వద్దకే అందిస్తున్నారు. ప్రతీ ఇంటికీ ఆత్మీయ బంధువయ్యారని వారి సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ సేవలందిస్తున్న గ్రామ వలంటీర్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పవన్ కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

మా సేవలు కనిపించవా



ప్రజలలో నిత్యం ఉంటు, ప్రజల కష్ట సుఖాల్లో రోజు ప్రజలకు నిత్యం తోడుగా ఉంటున్నాం. ప్రతి నెల ఒకటో తేదీన వేకువ జామునే ఇంటింటా తలుపు తట్టి పింఛన్ అందిస్తున్నాం. జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు మా సేవ కనిపించదా!. మాకు చేసిన వ్యాఖ్యలను వెనుక్కి తీసుకొని ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలి.

– పాంగి అర్జున్, గుర్రలతోట, గ్రామ వలంటీర్, హుకుంపేట మండలం

నిస్వార్థంగా సేవలు



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు చేరవేయాలనే సదుద్దేశంతో వలంటీర్లుగా చేరాం. మమ్మల్ని సంఘవిద్రోహ శక్తులతో పోల్చడం పవన్ కల్యాణకు సరికాదు. నిస్వార్థంగా ప్రజా సేవలందిస్తున్న తమపై తప్పుడు వ్యాఖ్యలు చేసినందుకు పవన్ కల్యాణ క్షమాపణ చెప్పాలిందే.

– పాండ్రు మహేష్, ఎర్రంపేట, చింతూరు మండలం

పవన్ కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలి



వలంటీర్లు అందిస్తున్న ప్రజా సేవలను చూసి తట్టుకోలేక చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రజలకు తప్పుడు సమాచారం అందిస్తున్నారు. నిరాధార ఆరోపణలు చేయడం దారుణం. ప్రభుత్వం, వలంటీర్లపై తప్పుడు వ్యాఖ్యలు చేసిన పవన్ కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలి.

– మర్రి మాధురి, బిజ్జపల్లి వలంటీర్, తీగలవలస సచివాలయం, హుకుంపేట మండలం

సేవలను కించపరచడం దారుణం



పవన్‌కళ్యాణ్‌కు రాజకీయాలు ఉంటే రాజకీయంగా చూసుకోవాలి. అంతేగాని వలంటీర్లు అందిస్తున్న ప్రజా సేవలను కించపరచడం తగదు. ఆయనపై చర్యలు తీసుకోవాల్సిందే. ప్రభుత్వం కల్పిస్తున్న వలంటీర్ వ్యవస్థ ద్వారా సంపూర్ణ సేవలందిస్తున్నాం.

– ధనశేషులతా, వలంటీర్, రంపచోడవరం

ఆత్మీయ వీడ్కోలు



బదిలీపై వెళ్తున్న మహిళా పోలీసు దీపను సన్మానిస్తున్న ఈఓపీఆర్‌డీ మధుసూధనరాజు తదితరులు

వై.రామవరం: స్థానిక సచివాలయంలో ఈవోపీఆర్‌డీ మధుసూధనరాజు అధ్యక్షతన మహిళా పోలీసు పాడియం దీపను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు పలువురు మాట్లాడుతూ స్థానిక సచివాలయ మహిళా పోలీసు పాడియం దీప ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఆడబిడ్డ అయినప్పటికీ ధైర్యంగా కొండలపై ఉన్న శివారు గ్రామాలకు వెళ్లి, అక్కడి సమస్యలను అడిగి తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారన్నారు. గ్రామస్తులకు గంజాయి, సారా వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కలించి, గిరిజనుల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం ఆమె బదిలీపై వెలుతున్న వీఆర్ పురం మండలం, చిన్నమట్టపల్లి సచివాలయంలో కూడా ఇదే రీతిలో సేవలందించి, జగనన్న ప్రభుత్వం పేరును నిలబెట్టాలని వారు కోరారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత, మహిళా పోలీసు పాడియం దీప మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, తమకు ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు తనను ఎంతగానో అభినందిస్తు, విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, సహచర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ ఎం.సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సన్మానించారు. సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

విత్తనుశుద్ధితో తెగుళ్ల నివారణ



రైతులకు సూచనలిస్తున్న ఏవో ఉమాదేవి

కొయ్యూరు: విత్తనశుద్ధి ద్వారా వరి పంటకు సోకే తెగుళ్లను నివారించవచ్చని మండల వ్యవసాయాధికారి ఉమాదేవి అన్నారు. చిట్టింపాడు ఆర్‌బీకేలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ కిలో విత్తనాలకు ఎనిమిది గ్రాముల సూడామోనాస్‌ను కలిపి విత్తనాన్ని శుద్ధి చేయాలన్నారు. రైతులు పొలం దున్నేటప్పుడు రెండు కిలోల యూరియా, రెండు కిలోల పొటాష్, ఆరు కిలోల సింగల్ సూఫర్ ఫాస్పేట్ వేయాలని సూచించారు. రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహం



తుంగమడుగులలో రైతులకు రాగి విత్తనాలను అందజేస్తున్న ఏవో సువర్ణ కుమారి తదితరులు

అడ్డతీగల: చిరు ధాన్యాల సాగుకు గిరిజన రైతులను ప్రోత్సహిస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి సువర్ణకుమారి అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల ప్రోత్సాహ సంవత్సరం 2023 పథకంలో భాగంగా గిరిజన రైతులకు ఉచితంగా చిరుధాన్యాలు విత్తనాలను పంపిణీ చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ మేరకు గురువారం అడ్డతీగల మండలం రాయపల్లి, వీరవరం, ధాన్యంపాలెం, తుంగమడుగుల గ్రామ సచివాలయాల పరిధిలో గిరిజన రైతులకు రాగి విత్తనాలను అందజేశామన్నారు. చిరుధాన్యాల ప్రాధాన్యత, యాజమాన్య పద్ధతులు అనుసరించి సాగు చేసే విధానాలను రైతులకు వివరించారు. వ్యవసాయ సహాయకులు మౌనిక, భవాని, తరుణ్, ఉమ, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ మరింత బలోపేతానికి కృషి



నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్

అనంతగిరి: మండలంలోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పనిచేసి, పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తామని, మండల పార్టీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్ అన్నారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలంతా ఏకతాటిపై పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో అనంతగిరి మండలం నుంచి అత్యధిక మెజార్టీ లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేస్తామన్నారు. గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ పార్టీకి తిరుగులేదన్నారు. కార్యకర్తలకు, నాయకలకు ఏ సమస్య వచ్చిన అండగా నిలిబడతామన్నారు. ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అప్పారావు, మాజీ సర్పంచ్ రేగబోయిన స్వామి, నాయకులు కృష్ణమూర్తి, శ్రీను, రాజ్‌కుమార్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.